

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

OCTOBER 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 16 | పేజీలు : 4


## విద్యారంగానికి ప్రోత్సాహం అపారం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




**ఏయూ న్యూస్, అక్టోబర్:** రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగానికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం అపారమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం వర్సిటీ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను అందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. ప్రతీ వ్యక్తి విద్యావంతుడు కావడం వలన సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసారన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా పాఠశాలల అభివృద్ధికి నిధులను కేటాయిచి చిన్నారులపై తన అపార అభిమానాన్ని ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా చూపారన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు ప్రతీ స్థాయిలో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు రాష్ట్రంలో విద్యావంతుల సంఖ్యను గణనీయంగా పెంచుతాయన్నారు. తద్వారా ప్రతీ కుటుంబం పూర్తిస్థాయిలో ఆర్థిక, సామాజిక పరిణితి సాధించడం వీలవుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సమసమాజ స్థాపన నవరత్నాలతో సాకారం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్:** రాష్ట్రంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన నవరత్నాలతో సాకారం అవుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ (సిఎస్ఎస్ఇఐపి) ' నవరత్న వెల్ఫేర్ స్కీమ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్-మార్చింగ్ టువర్డ్స్ ఇంక్లూజివ్ డెవలప్‌మెంట్ ' అంశంపై నిర్వహించిన వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ల పెంపు, పేదలకు ఇళ్లస్థలాలు అందించడం, రైతు భరోసా, జలయజ్ఞం, మద్య నిశేధం, జగనన్న అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు పేదలను ఉన్నతంగా తీర్చిదిద్దడాని, వారిని సామాజికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో ఉపకరిస్తున్నాయని వివరించారు. తండ్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, మరిన్ని పథకాలను వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నేడు ప్రవేశ పెట్టిన ప్రతీ సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్న విధానం, నిధులు అందిస్తూ ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరు ఎంతో హర్షదాయకమన్నారు. ఈ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రజల మోముల్లో చిరునవ్వులు పూయిస్తున్నాయన్నారు. ఏపిస్టేట్ లిక్కర్ ప్రొహిబిషన్ అవేర్‌నెస్ కమిటి చైర్మన్ వి.రెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో మధ్య నిశేధంపై చైతన్యం తీసుకురావడానికి ఈ కమిటీని 2019లో ఏర్పాటు చేసారన్నారు. ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వి సుధాకర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పేదలకు ఉపయుక్తంగా నిలుస్తున్న విధానాన్ని వివరించారు. డిఆర్‌డిఏ ప్రోజక్ట్ డైరెకటర్ వి.విశ్వేస్వర రావు, సిఎస్ఎస్ఇఐపి సంచాలకులు ఆచార్య పి.సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

## 13 నుంచి ఎఫ్‌డిపి ప్రోగ్రాం

**ఏయూ న్యూస్, అక్టోబర్:**ఏఐసిటిఈ ట్రైనింగ్ లెన్నింగ్ అకాడమి ఆధ్వర్యంలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు లెండి కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి రామ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అటల్ ఎఫ్‌డిపి లో భాగంగా ఫోటోగ్రఫీ-మీడియా కమ్యూనికేషన్ అంశంపై ఈ నెల 13 నుంచి 17 వరకు ఎఫ్‌డిపి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపి సాంస్కృతిక విభాగం పూర్వ సంచాలకులు డాక్టర్ డి. విజయ్ భాస్కర్, ఇఫ్లూ ఆచార్యులు ఎం.సుజాత, ఐఐటి నుంచి డాక్టర్ తీర్థకర్ చక్రవర్తి, ఏయూ నుంచి డాక్టర్ చల్లా రామక్రిష్ణ తదితరులు ప్రత్యేక ప్రసంగాలు అందిస్తారన్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా డాక్టర్ వినయ్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

## సుస్థిర ప్రగతికి నీటి వనరులు అంశంపై నేడు వెబినార్

### కన్వీనర్ పి.జగదీశ్వర రావు

**ఏయూ న్యూస్, అక్టోబర్:** సుస్థిర నీటి వనరుల నిర్వహణ అంశంపై నేడు అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహిస్తున్నట్లు వెబినార్ కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వర రావు, ఆచార్య ఎం.ప్రసాద రావులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం, జపాన్‌లోని యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఫర్ ద అడ్వాన్స్‌డ్ స్టడీ ఆఫ్ సస్టైనబులిటీ( యుఎన్‌యు-ఐఏఎస్) సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. విశాఖ జిల్లాలో నీటి వనరుల నిర్వహణ సవాళు-వ్యూహాలు అంశంపై సదస్సులో చర్చిస్తామన్నారు. సదస్సులో జపాన్, భారత్‌కు చెందిన నిపుణులు ప్రసంగాలు ఉంటాయన్నారు.

## సత్యం, అహింస ప్రగతికి సోపానాలు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి





**ఏయూ న్యూస్, అక్టోబర్:** మహాత్మ గాంధీ ప్రబోధించిన సత్యం, అహింసలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మ గాంధీ దేశ ప్రజలకు ఏకతాటిపై నిలిపి, జరిపిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. సమిష్టిగా పనిచేస్తే సాధించగలమని ఆయన రుజువుచేసారన్నారు. అహింసా మూర్తికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎస్.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య పి.హరి ప్రకాష్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఏయూఇయూ అధ్యక్షులు డాక్టర్ జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఆచార్యులు పెద్దసంఖ్యలో పాల్గొని నివాళి అర్పించారు.

## డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

### విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన రెక్టార్

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలు, ప్రశ్నలకు రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబులు సమాధనమిచ్చారు. కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# విపత్తుల సమయంలో ప్రాణనష్టం నియంత్రించాలి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్:** విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను నియంత్రించే దిశగా నిపుణులు పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్ఐడిఎం) సంయుక్తంగా నిర్వహించిన ' డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఇన్ రెసిలియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఆన్‌లైన్ వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ హుద్‌హుద్ అనంతరం విశాఖ నగరంలో జరిగిన నిర్మాణాలలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు. ఐఐటి మద్రాసు ఆచార్యులు సి.వి.ఆర్ మూర్తి ఎర్త్‌క్వేక్ రిసెస్టెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐఐఎస్‌సి బెంగళూరు ఆచార్యులు ప్రదీప్ ముజుబ్‌దార్ అర్బన్ ఫ్లడ్స్- ఏన్ ఇవాల్వింగ్ చాలెంజెస్' అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ అమీర్ ఆలీ ఖాన్, విభాగాధిపతి ఆచార్య టి.వి ప్రవీణ్, ఆచార్య డి.ఎస్.ఆర్ మూర్తి తదితరులు ప్రసంగించారు. సదస్సుకు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శికి ఏయూ డాక్టరేట్

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్:** భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పూడి హరి ప్రసాద్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు జి.సుదర్శన రావు పర్యవేక్షణలో ' పవర్ సెక్టార్ రిఫార్మ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్- ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(ఏపిఇపిడిసిఎల్)' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బుధవారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. ఈ సందర్భంగా పూడి హరి ప్రసాద్‌ను వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అభినందించారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత పదవీ బాధ్యతలను నిర్వహిస్తూ పరిశోధనపై ఆసక్తితో డాక్టరేట్ సాధించడం హర్షదాయకమన్నారు.

# ఆసెట్‌కు 80.85 శాతం హాజరు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రెక్టార్



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్ ప్రవేశ పరీక్షకు తొలిరోజు 80.85 శాతం హాజరు నమోదయ్యింది. ఉదయం పరీక్ష కేంద్రాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేశారు. మంగళవారం లైఫ్ సైన్సెస్, స్టాటస్టిక్స్, బిఎఫ్ఏ, జియాలజీ, ఇంగ్లీషు, ఎకనామిక్స్ కోర్సులకు పరీక్షలు జరిగాయి. మెత్తం 5196 మంది దరఖాస్తు చేసుకోగా 4201 మంది పరీక్షకు హాజరయ్యారు. దీనితో తొలిరోజు పరీక్షకు 80.85 శాతం హాజరు నమోదయ్యింది. పరీక్షలు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ,రాజమండ్రి, ఏలూరు, విజయవాడ గుంటూరు నగరాల్లో నిర్వహించినట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు. బుధవారం కెమికల్ సైన్స్, తెలుగు, ఫిజికల్ సైన్స్, ఎంకాం కోర్సులకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షల నిర్వహణను అసోసియేట్ డైరెక్టర్లు ఆచార్య ఎస్.బి పడాల్, డాక్టర్ సి.వి నాయుడులు పర్యవేక్షించారు.

# గెస్ట్‌హౌస్ డీన్‌గా ఆచార్య షారోన్ రాజు బాధ్యతల స్వీకరణ

## అభినందించిన ఆచార్యులు

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం గెస్ట్‌హౌసెస్ డీన్‌గా ఐఏఎస్ఇ ఆచార్యులు టి.షారోన్ రాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలోని కార్యాలయంలో నూతన డీన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య షారోన్ రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అధికారుల ఆకాంక్షలకు, సూచనలను అనుగుణంగా గెస్ట్ హౌస్‌ల నిర్వహణ జరుపుతామన్నారు. విశ్వవిద్యాలయం అవసరాలకు అనుగుణంగా వీనిని తీర్చిదిద్ది అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు తనపై ఉంచి అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆచార్య షారోన్ రాజును ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



# జర్నలిజం విభాగాధిపతిగా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి

## అభినందించిన ఆచార్యులు



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి గా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం విభాగంలో ఆయన నూతన విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య డి.వి.ఆర్ మూర్తిని విభాగ ఆచార్యులు చల్లా రామక్రిష్ణ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు అభినందించారు. ప్రస్తుతం ఆచార్య డి.వి.ఆర్ మూర్తి యూజీ పరీక్షల డీన్‌గా, విదేశీ భాషల అధ్యయన కేంద్రం సంచాలకునిగా, సేవలు అందిస్తున్నారు. ఆచార్య మూర్తి జర్నలిజం విభాగాధిపతిగా,మీడియా రిలేషన్స్ డీన్‌గా పనిచేశారు.

# ఏపిఎడ్‌సెట్‌కు 66.18 శాతం హాజరు

## సెట్‌కోడ్ రిలీజ్ చేసిన వీసీ ప్రసాద రెడ్డి

## కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్

**ఏయూ న్యూస్, అక్టోబర్:** రాష్ట్ర వ్యాప్తంగా బిఈడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్ 2020 ప్రవేశ పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం సెట్ కోడ్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 17 నగరాలలో ఏర్పాటు చేసిన 50 పరీక్ష కేంద్రాలలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 15,658 మంది దరఖాస్తు చేయగా 10,363మంది హాజరవగా 5296 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైనవారి శాతం 66.18 గా నమోదయింది. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్ తెలిపారు. ఉదయం నిర్వహించిన సెట్ కోడ్ ఎంపికలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# నేల స్వభావంపై అధ్యయనం అవసరం

**ఏయూ న్యూస్, అక్టోబర్:** బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టే సమయంలో నేల స్వభా వంపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఐఐఎస్సీ బెంగళూరు ఆచార్యుడు జి.ఎల్.శివకు మార్బాబు అభిప్రాయపడ్డారు. ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ విశాఖ ప్రాంతీయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల వెబినార్ 'డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఇన్ రిలియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్' ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి విపత్తులను తట్టుకునేలా రిలైబిలిటి ఆధారిత నమూనాలు తీర్చిదిద్దాలన్నారు. ఐఐటీ ఇం దోర్ ఆచార్యుడు డాక్టర్ నీలిమ సత్యం మాట్లా డుతూ వర్షాల కారణంగా నేలకోతను గుర్తించ డానికి టిల్ట్ సెన్సార్లను వినియోగించాలని సూచించారు. కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ ఓటావా ఆచార్యులు సాయి వానపల్లి మాట్లాడుతూ అసంతృప్త నేలలు స్వభావం, పటుత్వం, కొండ చరి యలు విరిగిపడడం వంటి సంఘటనలపై ప్రసం గించారు. ఫాదర్ ఆఫ్ సాయిల్ మెకానిక్స్ కార్ల్ వెన్ టెర్జగీకి, జాతిపిత గాంధీల జయంతి సంద నివాళి అర్పించారు. సదస్సు సమన్వయ కర్త ఆచార్య సి.ఎన్.వి. సత్యనారాయణరెడ్డి, విభాగాధిపతి ఆచార్య టి.వి ప్రవీణ్, ఎన్ఎస్ఐడీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎం.కె. బిం డాలే తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ పూర్వవిద్యార్థినికి ప్రతిష్టాత్మక సిబిల్ స్కాలర్‌షిప్

## హార్వర్డ్‌లో పిహెచ్‌డి చేస్తున్న అనిత బోయపాటికి అరుదైన పురస్కారం

## అభినందించిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజనీరిగ్ కళాశాల (అటానమస్) పూర్వ విద్యార్థిని అనిత(బోయపాటి) గొల్లమూడికి ప్రతిష్టాత్మక ది సిబెల్ స్కాలర్స్ ఫౌండేషన్ అవార్డు లభించింది. ప్రపంచ వ్యాప్తంగా వంద మంది ప్రతిభావంతులను ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని సిబెల్ స్కాలర్స్ ఫౌండేషన్ అందజేస్తుంది. ఈ సందర్భంగా అనితను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అభినందించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన అనిత ఏయూలో కంప్యూటస్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తిచేసారన్నారు. స్వశక్తితో ఉన్నతంగా ఎదిగార న్నారు. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్సిటీలో అనిత పిహెచ్‌ని చేస్తున్నా రన్నారు. సమాచార గోప్యతపై ఆమె చేస్తున్న పరిశోధన నవ్యతను కలిగి ఉందన్నారు. సిబెల్ ఫౌండేషన్ మూడు దశల్లో అనిత చేస్తున్న పరిశోధనను పరిశీలించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థిని అనిత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేయడం ఎంతో గర్వకారణమన్నారు. వర్సిటీ విద్యార్థులు అనితను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో పిహెచ్‌డి చేసే దిశగా నడవాలన్నారు. సిబెల్ ఫౌండేషన్ ప్రతీ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యాలయాల పరిశోధకులకు ఈ అవార్డులను అందిస్తుంది. అవార్డుతో పాటు రూ 35 వేల డాలర్లు, భారతీయ కరెన్సీలో సుమారు రూ 25 లక్షలు అందిస్తుంది. ఈ నిధులు ఆమె భవిష్యత్ పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించే దిశగా ఏయూ పరిశోధకులు పనిచేయాలన్నారు.

# ఆసెట్‌కు83.82 శాతం హాజరు

## ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్ ప్రవేశ పరీక్షకు 83.82 శాతం హాజరు నమోదయ్యిందని ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు. ఆరేళ్ల సమీకృద ఇంజనీరింగ్ కోర్సుకు 65.95 శాతం హాజరు నమోదయిందన్నారు. ఆసెట్ పరీక్షకు 17568 మంది దరఖాస్తు చేయగా 14727 మంది హాజరయ్యారని, ఆఈట్‌కు 1909 మంది దరఖాస్తు చేయగా 1259 మంది హాజరయ్యారన్నారు. త్వరలో ఆసెట్, ఆఈట్ పరీక్షల ఫలితాలను వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆసెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు.

# ఆసెట్‌కు 87.56 శాతం హాజరు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జి రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్ ప్రవేశ పరీక్షకు రెండవరోజు 87.56 శాతం హాజరు నమోదయ్యింది. ఉదయం పరీక్ష కేంద్రాలను ఏయూ ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేశారు. బుధవారం కెమికల్ సైన్స్, తెలుగు, ఫిజికల్ సైన్స్, ఎంకాం కోర్సులకు పరీక్షలు జరిగాయి. మెత్తం 7401 మంది దరఖాస్తు చేసుకోగా 6481 మంది పరీక్షకు హాజరయ్యారు. దీనితో తొలిరోజు పరీక్షకు 87.56 శాతం హాజరు నమోదయ్యింది. పరీక్షలను ప్రశాతం వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు. పరీక్షల నిర్వహణను అసోసియేట్ డైరెక్టర్లు ఆచార్య ఎస్.బి పడాల్, డాక్టర్ సి.వి నాయుడులు పర్యవేక్షించారు. గురువారం హ్యూమానిటీస్ సోషల్ సైన్సెస్, మేథమేటికల్ సైన్సెస్, ఎంహెచ్ఆర్ఎం, ఆరేళ్ల సమీకృత ఇంజీనరింగ్(ఆఈట్) పరీక్షలు జరుగుతాయి.

# యుబిఏ సమన్వయకర్తగా డాక్టర్ హరనాథ్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఉన్నత్ భారత్ అభియాన్ సమన్వయకర్తగా ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎస్.హరనాథ్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు నుంచి ఉత్తర్వులను హరనాథ్ స్వీకరించారు. ఈ సందర్భంగా హరనాథ్‌ను వీసీ అభినందించారు.

# ఫ్యాకల్టీ చైర్మన్‌గా గిరిజా శంకర్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య జి.గిరిజా శంకర్ నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆచార్య గిరిజా శంకర్‌ను వీసీ అభినందించారు.



# స్కిల్ ఐఓ యాప్ ఆవిష్కరణ

## విద్యార్థులకు సమర్ధ సేవలు అందించాలి

**ఏయూ న్యూస్, అక్టోబర్:** పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే విధంగా స్కిల్ ఐఓ యాప్‌ను తీర్చిదిద్దడం హర్షణీయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఆయన యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యే విధంగా యాప్ రూపకల్పన చేయడం మంచి పరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం ఎక్కడనుంచయినా సులభంగా ఈ యాప్‌ను వినియోగించవచ్చునన్నారు. విద్యార్థి నిరంతరం తన ప్రతిభను మెరుగు పరచుకోవడానికి, పోటీ తత్వానికి అనుగుణంగా తన నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి ఈ యాప్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. బ్రైన్ ఓ విజన్ సంస్థ సిఓఈ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమర్ధ సేవలు అందించే ఉద్దేశంతో ఈ యాప్‌ను తమ సంస్థ రూపకల్పన చేసిందన్నారు. యాప్‌ను 9 భాషల్లో 40వేలకుపైగా టెస్ట్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ఈ యాప్ సహాయంతో విద్యార్థులు నిత్యం తమ ప్రతిభను, ప్రగతిని మెరుగు పరచుకోవడం సాధ్యపడుతుందన్నారు.



# ఆసెట్ పరీక్ష ఫలితాలు విడుదల





## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్, సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆఈట్ పరీక్షల ఫలితాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం విడుదల చేశారు. పరీక్షలు జరిగిన మూడు రోజుల్లో ఫలితాలు సిద్దం చేయడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడికి సమర్ధవంతంగా కృషిచేసిన ప్రవేశాల సంచాలకుల కార్యాలయం అధికారులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, అసోసియేట్ డైరెక్టర్లు ఆచార్య ఎస్.బి పడాల్, డాక్టర్ సి.వి నాయుడు, సెట్ సభ్యులు డి.బి వెంకటాద్రి, డాక్టర్ ఎస్.పాల్ డగ్లస్, డాక్టర్ పి.వి లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎన్.సాలమన్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు. ఆసెట్ ప్రవేశ పరీక్షకు 17568 మంది దరఖాస్తు చేయగా, 14732 మంది హాజరయ్యారు. ఆఈట్ పరీక్షకు 1909 మంది దరఖాస్తు చేయగా 1259 మంది హాజరయ్యారన్నారు. కెమికల్ సైన్స్ విభాగంలో 93 మార్కులతో కోనాల అర్షిత భవ్య ఆసెట్‌లో టాపర్‌గా నిలచారు. ఆఈట్‌లో 80 మార్కులతో కె.శ్రీ క్రిష్ణ వెంకట సుబ్బారావు ప్రధములుగా నిలచారన్నారు. పరీక్షల ఫలితాలు ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ www.audoa.in లో పొందుపరిచారు. ఫలితాలు విడుదల అనంతరం వీపీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో కౌన్సెలింగ్ తేదీలను ఖరారు చేసి వెల్లడిస్తామన్నారు. డిగ్రీ పరీక్షల ఫలితాలు సైతం రికార్డు సమయంలో కేవలం 20 రోజుల్లో అందించే దిశగా అధికారులు పనిచేస్తున్నారన్నారు.

# ఏపిపీజీఇసెట్ ఫలితాలు విడుదల







## 87.98 శాతం మంది అర్హత

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, అక్టోబర్:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మశీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపిపీజీఇసెట్ 2020 ఫలితాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం విడుదల చేసారు. సెట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఫలితాలను విడుదల చేసి వివరాలు వెల్లడించారు. ప్రవేశ పరీక్షకు 28868 మంది దరఖాస్తు చేసారని, వీరిలో 22911 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. పరీక్షకు హాజరైన వారిలో 20157 మంది పరీక్షలో అర్హత సాధించారన్నారు. ఇంజనీరింగ్, ఫార్మశీ రెండు విభాగాలలో కలిసి 87.98 శాతం మంది అర్హత సాధించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో 17150 మంది పరీక్షకు హాజరుకాగా 14775 మంది ఉత్తీర్ణతతో 86.15 శాతం మంది అర్హత సాధించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 365 కళాశాలల్లో 27300 సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఫార్మశీ విభాగంలో 5761 మంది పరీక్షకు హాజరవగా 5382 మంది ఉత్తీర్ణతతో 93.42 శాతం మంది అర్హత సాధించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 కళాశాలల్లో 2787 సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో కౌన్సెలింగ్ వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపిపీజీఇసెట్ కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య భాస్కర రెడ్డి, ఆచార్య ఆర్.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల








**ఏయూ న్యూస్, అక్టోబర్:** రాష్ట్ర వ్యాప్తంగా బిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్ 2020 ఫలితాలను శనివారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విడుదల చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ ప్రాంగణంలోని

## 99.07 శాతం మంది అర్హత
## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఎడ్‌సెట్ కార్యాలయంలో ఫలితాలు విడుదల చేసిన అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షకు 15658 మంది దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. వీరిలో 10363 మంది పరీక్షకు హాజరయ్యారని వీరిలో 10267 మంది పరీక్షలో అర్హత సాధించారన్నారు. ఎడ్‌సెట్‌కు అర్హత సాధించిన వారి శాతం 99.07గా ఉందన్నారు. అక్టోబరు 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 50 కేంద్రాలో పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సెట్ కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్ , డీన్ ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విభాగాల వారీగా పరిశీలిస్తే గణితంలో 99.74, భౌతిక శాస్త్రంలో 99.41, బయలాజికల్ సైన్సెస్‌లో 99.03, సోషల్ స్టడీస్‌లో 98.37, ఇంగ్లీషులో 98.83 శాతం మంది అర్హత సాధించడం జరిగిందన్నారు.

**ర్యాంకర్ల వివరాలు....**

గణితంలో.కిరణ్మయి(తూర్పుగోదావరి-రాజమండ్రి), ఫిజికల్ సైన్స్‌లో ఫాతిమా షిఫానా ఏఆర్ (విశాఖపట్నం) బయలాజికల్ సైన్స్‌లో సతీష్ చోడవరపు(క్రిష్ణాజిల్లా), సోషల్ స్టడీస్‌లో బొల్ల రవితేజ రెడ్డి (ప్రకాశంజిల్లా) , ఇంగ్లీషులో ఎం.అమీర్ బాషాలు (కర్నూలు) ప్రధమ ర్యాంకులను సాధించారన్నారు.

# 27 నుంచి ఆసెట్, ఆఈట్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

## ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆసెట్, సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ఆఈట్ ప్రవేశ పరీక్షల ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రవేశాల సంచాలకు లు ఆచార్య డి.ఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి ఆన్‌లైన్ సర్టిఫికేట్ కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 28వ తేదీన సిఏపి విభాగాలకు నేరుగా ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సర్టిఫీకేట్ల పరిశీలన జరుపుతామన్నారు. 29వ తేదీన దివ్యాంగుల విభాగాలకు ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సర్టిఫీకేట్ల పరిశీలన జరుగుతందన్నారు. ఈ నెల 28, 29 తేదీలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగాల విద్యార్థులు తమ సర్టిఫీకేట్లను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈనెల 30 నుంచి నవంబరు 7వ తేదీ వరకు ఆసెట్, ఆఈట్ విభాగాలలో అభ్యర్థులందరూ తమ సర్టిఫీకేట్లను అప్‌లోడ్ చేయాలన్నారు. నవంబరు 5 నుంచి 9వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లలో మార్పు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. నవంబరు 12వ తేదీన సీట్లు కేటాయింపు జరుగుతుందన్నారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులు నవంబరు 13 నుంచి 15వ తేదీలోగా నిర్ణీత ఫీజులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నవంబరు 16, 17 తేదీలలో సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ప్రవేశ పత్రాలను అందించాలన్నారు. ఆన్‌లైన్ తరగతులు సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయన్నారు.ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయవలసిన సర్టిఫీకేట్లు, కోర్సుల వారీగా కౌన్సెలింగ్ తేదీలు వంటి పూర్తి సమాచారం ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి సమాచారం కోసం http://audoa.in/ ను సంప్రదించాలని సూచించారు.

# షేక్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను అభినందించిన వీసీ ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, అక్టోబర్:**రాష్ట్ర ప్రభుత్వంచే నూతనంగా షేక్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన షబీరా బేగం మంగళవారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా షబీరా బేగంను వర్సిటీ వీసీ సత్కరించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఎస్.ఏ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంపై వీడియో కాన్ఫరెన్స్



జాతీయ విద్యా విధానంపై రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరి చందన్ శు క్రవారం రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాజులు ం ఈ సమావేశంలో ఆన్లైన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నివేదికను గరన్నరకు తెలియజేశారు. జాతీయ విద్యా విధానం, పయోగాలు, అమలు జరుపుతున్న విధానాలను వీసీ ప్రసాద రెడ్డి వివరించారు.

# తల మరియు మెడ భాగాలలో వచ్చే క్యాన్సర్ వ్యాధిపై పరిశోధనకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జన్యు శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బుంగ పాప కుసుమకు డాక్టరేట్ లభించింది. తల మరియు మెద భాగాలలో వచ్చే క్యాన్సర్ వ్యాధిలో పాల్గొనే జన్యువుల ప్రాధాన్యంపై ఈమె పరిశోధనలు చేశారు. ఈమె విశాఖపట్నంలోని తల మరియు మెడ భాగాలలో వచ్చే క్యారెల్ వ్యాధిగ్రస్తుల రక్త నమూనాలను సేకరించి, వాటికి డి.ఎన్.ఎ. పరీక్షలు నిర్వహించారు. మానవ శరీరంలో జరిగే ఫోలేట్ జీవక్రియ సక్రమంగా జరగకపోవడం వలన డి.ఎన్.ఎ. మార్పులకు గురి అవుతుందని, దాని వలన తల మరియు మెడ భాగాలలో క్యాన్సర్ రావడానికి ఇది ఒక మూలకారణమని తన పరిశోధనలో గుర్తించారు. విభాగ ఆచార్యురాలు డా.. వీరత్తు లక్ష్మి కల్పన పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు. ఇందువలన ఈమెకు వర్సిటీ వీసీ శ్రీ ఆచార్య ప్రసాద్ రెడ్డి డాక్టరేట్ డిగ్రీని అందించి అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జన్యు శాస్త్ర విభాగంలోని అధ్యాపకులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు కూడా ఈమెకు అభినందనలు తెలియజేశారు.

# డిగ్రీ కళాశాలలు సమాచారాన్ని అప్లోడ్ చేయాలి

**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్ర విశ్వ వి ద్యాలయం పరిధి విశాఖపట్నం, విజయనగరం పూర్తి సమాచారాన్ని జ్ఞానభూమి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య సి.హెచ్. పాండురం గారెడ్డి ప్రకటనలో తెలిపారు. కళాశాలలు ఆఫర్ చేస్తున్న కోర్సుల వివరాలు, అనుమ తులు, యూనివర్సిటీ నుంచి పొందిన అఫిలియేషన్ తదితర వివరాలన్నీ పొందుపర చాలని పేర్కొన్నారు. ఇప్పటికే సమాచారం అందించిన కళాశాలలు తమ వివరాలను మరో పర్యాయం సరి చూసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం ఇవ్వని కళాశాలలు సత్వరం సమాచారాన్ని సంబంధిత వెబ్సైట్లో పొందుపరచాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ ప్రవేశాలకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని, ప్రతీ కళాశాల యాజమాన్యం దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం 0891-2844032 నంబరులో సంప్రదించాలని సూచించారు. కళాశాలలు సంబంధిత సమాచారాన్ని వెబ్ . సైట్లో పొందుపరచకుంటే ప్రవేశాలు జరపడం సాధ్యపడదని, దీనికి ఏయూ, ఉన్నత విద్యా మండలి, జ్ఞానభూమి పోర్టల్ బాధ్యత వహించదని స్పష్టం చేశారు. కళాశాలల యాజమాన్యాలు దీనికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ఈ నెల 6వ తేదీలోగా పూర్తి సమాచారాన్ని అప్లోడ్ చేయాలని సూచించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422